క్లుప్తంగా

సీతక్కను కలిసిన సుంకిరెడ్డి



రాఘవేందర్‌రెడ్డికి మిఠాయి తినిపిస్తున్న మంత్రి సీతక్క

ఆమనగల్లు: రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖామంత్రి సీతక్కను శనివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి కలిశారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో సీతక్కను వారు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సీతక్కను రాఘవేందర్‌రెడ్డి అభ్యర్థించారు.

నూతన సంవత్సర వేడుకలు

ఇబ్రహీంపట్నం రూరల్: నూతన సంవత్సర వేడుకలను ఆదిబట్ల మున్సిపాలిటీలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు . ప్రధానోపాధ్యాయులు పరమేశ్, ఉపాధ్యాయురాలు బాబ్లీ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఆరు దశాబ్దాల చేరువలో అరుదైన సందడి



కృష్ణయ్య పెళ్లి రోజు వేడుకలో బాల్యమిత్రులు

ఆమనగల్లు: వారంతా చిన్నప్పుడు కలిసి చదువుకున్నారు. ఉన్నత చదువుల కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లారు. చదువులు ముగించుకొని కొందరు ఉద్యోగాలు సాధించారు. మరి కొందరు వ్యాపారాల్లో స్థిరపడ్డారు. 58 ఏళ్ల తర్వాత కలుసుకున్న ఆ మిత్రులు సందడి చేశారు. ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన బాల్య మిత్రుడు మిర్యాల కృష్ణయ్య 50వ పెళ్లి రోజు వేడుక బాల్యమిత్రుల కలయికకు వేదిక అయింది. కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1965–66 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న మిత్రులు కృష్ణయ్య పెళ్లి రోజు వేడుక నేపథ్యంలో హైదరాబాద్‌లోని రిసార్ట్స్‌లో కలుసుకున్నారు. సుదీర్ఘ కాలం తర్వాత కలుసుకున్న మిత్రులు నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో అనిరుధ్‌రెడ్డి, మశ్చేంద్రరెడ్డి, సత్యనారాయణ, వెంకటరెడ్డి, జగత్ రెడ్డి, రఘునందన్, నారాయణ గౌడ్, దశరథం, మోహన్‌రెడ్డి, యాదయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

అనుమతి తప్పనిసరి

సీఐ శివప్రసాద్



సీఐ శివప్రసాద్

కడ్తాల్: న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ శివప్రసాద్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ కొత్త ఏడాది సందర్భంగా ఎవరైనా వేడుకలు నిర్వహించుకోవాలనుకుంటే, ముందుగా సంబంధిత అధికారులతో పాటు, పోలీస్‌శాఖ నుంచి అనుమతి తీసుకోవాలని తెలిపారు. అన్ని దుకాణాలు, షాపులు, బార్లు, రెస్టారెంట్లు, వైన్స్ షాపులు రాత్రి ఒంటి గంటకు బంద్ చేయాలని సూచించారు. నియమాలను ఉల్లఘించిన వారిపై చట్టపరమైన తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

సీఐ వెంకటేశ్వర్లు



సీఐ వెంకటేశ్వర్లు

ఆమనగల్లు: నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ఆమనగల్లు సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఆమనగల్లు పట్టణంలో సీఐ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆమనగల్లు, తలకొండపల్లి మండలాల్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనలు నడపరాదని సూచించారు.

అయ్యప్ప స్వాములకు పండ్ల పంపిణీ

కందుకూరు: అయ్యప్ప స్వాములకు ముస్లింలు పండ్లు పంపిణీ చేసి మతసామరస్యాన్ని చాటుకున్నారు. శనివారం మండల పరిధిలోని మహ్మద్‌నగర్‌కు చెందిన ఎండీ ఆసిఫ్‌జానీ తన స్నేహితుడు ఖాదర్ ద్వారా కొత్తగూడలోని అయ్యప్పస్వాములకు పండ్లు పంపిణీ చేశారు.

భక్తే మోక్ష మార్గం

- ఆలయాల అభివృద్ధికి కృషి
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- హనుమాన్ ఆలయంలో హోమం

తలకొండపల్లి: భక్తితో ముక్తి, మోక్షం లభిస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడుస్తూ, ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలని సూచించారు. శనివారం మండల పరిధిలోని రామకృష్ణాపురం హనుమాన్ ఆలయంలో పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి ఆధ్వర్యంలో యజ్ఞ హోమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమెల్యేతో పాటు, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కసిరెడ్డి, వంశీచంద్‌రెడ్డిని ఆలయ నిర్వాహకులు సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. శిథిలమైన ఆలయాలను పునరుద్ధరించి, నూతన ఆలయాలను నిర్మించనున్నట్లు ప్రకటించారు. ఆలయాలాభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఆలయంలో అభిషేకం, మహా నివేదన, కర్పూర నీరాజనాలు, వేద పఠనం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కన్నుల పండువగా కొనసాగిన ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ నిర్వహకులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలాజీసింగ్, పీఏసీసీ చైర్మన్ కేశవరెడ్డి, పీసీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు భగ్‌వాన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, పీసీసీ కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ రాములు, డీసీసీ ప్రధాన కార్యదర్శి రవీందర్‌యాదవ్, యూత్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి తదితరులు

సద్వినియోగం చేసుకోండి

తలకొండపల్లి: ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. ఆరు గ్యారంటీ పథకాలకు లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. శనివారం మండల పరిధిలోని రామకృష్ణాపురంలో ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్ని మాట్లాడారు. అభయహస్తం, చేయూత, గృహజ్యోతి, మహాలక్ష్మి, గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా, పెన్షన్ తదితర పథకాలకు దరఖాస్తులు చేసుకున్న అర్హులకు అందజేస్తామని తెలిపారు. అనంతరం ఖానాపూర్‌లో పీఆర్, ఆర్అండ్‌బీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రోడ్ల మరమ్మతులు చేపట్టాల్సిన పనులపై అధికారులతో చర్చించి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా మండలంలోని చౌదర్‌పల్లి, మాదాయిపల్లి, వెంకటాపూర్, అంతారం, దేవుని పడకల్, పెద్దూర్‌తండాల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా 2,576 లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారని ఎంపీడీఓ శ్రీకాంత్ తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి, జెడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్, శతాబ్ది టౌన్‌షిప్ నిర్వాహకుడు శ్రీనివాసురెడ్డి, ఎంపీడీఓ శ్రీకాంత్, తహసీల్దార్ రంగారెడ్డి, ఎంపీఓ రఘు, సర్పంచ్‌లు, నాయకులు శ్రీశైలం, రఘురాములు, భాస్కర్‌రెడ్డి, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అందుబాటులో ఉండాలి

- ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి
- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

తుర్కయంజాల్: అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సూచించారు. రాగన్నగూడలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ అధ్యక్షతన ఏర్పాటు చేసిన తుర్కయంజాల్ మున్సిపాలిటీ పాలకవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. రూ.10 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అనంతరం రూ.60లక్షలతో కొనుగోలు చేసిన స్వీపింగ్ మిషన్‌ను రంగారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి హరిత, కమిషనర్ సీ.హెచ్ శ్రీకాంత్‌తో పాటు పలు శాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

అయోధ్య అక్షింతల ఊరేగింపు



ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

ఆమనగల్లు: అయోధ్యలో జరిగే శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆమనగల్లు మాజీ ఉప సర్పంచ్ కండె కళావతి, లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు పాపిశెట్టి రాము కోరారు. ఆమనగల్లు పట్టణంలోని భక్తమార్కండేయ ఆలయంలో శనివారం అయోధ్య నుంచి తెచ్చిన శ్రీరాముని అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తమార్కండేయస్వామి ఆలయం నుంచి అక్షింతలను ఊరేగింపుగా స్థానిక హనుమాన్ ఆలయానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో రామాలయం నిర్మాణం హిందువుల ఆత్మగౌరవానికి ప్రతీక అని వివరించారు. అయోధ్య నుంచి తీసుకువచ్చిన అక్షింతలను ఆమనగల్లు పట్టణంలోని ప్రతి ఇంటికి పంపిణీ చేస్తామని తెలిపారు. జనవరి 22న శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ప్రతి ఇంట్లో పండుగ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కండెసాయి, సుందారి శేఖర్, శ్రీశైలం యాదవ్, మహేశ్, రంగారావు, ఆనంద్, సత్యం, కృష్ణయాదవ్, రమేశ్, శ్రీను, మహేశ్ పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్‌లో అపార అవకాశాలు

ప్రొఫెసర్ డాక్టర్ శ్యామ్‌సుందర్

ఇబ్రహీంపట్నం రూరల్: ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని, ప్రయోగాత్మక విద్యను అభ్యసిస్తేనే సాధ్యమని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ శ్యామ్ సుందర్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో అధునాతన ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్ ఐడియేషన్, ప్రోటోటైపింగ్‌పై జాతీయ స్థాయి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రొగ్రాం నిర్వహించారు. దేశం నలుమూలల నుంచి వివిధ పరిశ్రమలు, విద్యాసంస్థలకు చెందిన 600 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ప్రొఫెసర్ శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ ప్రయోగాత్మక విద్యకే మొగ్గు చూపాలన్నారు. అడ్వాన్స్‌డ్ ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్, ఐడియేషన్ ప్రోటో టైపింగ్, ప్రోటోటైప్ ఐడియేషన్, డిజైన్ టెక్నిక్స్‌లను అలవాటు చేసుకొవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ వెంకటరావు, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి. పార్థసారథి, ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఎస్‌వీ రంగనాయకులు, శ్రీనాథ రెడ్డి, విద్యా సంస్థల వైస్ చైర్మన్ జీఎస్ కోహ్లి పాల్గొన్నారు.



జాతీయ సదస్సుకు హాజరైన ప్రతినిధులు

నందివనపర్తిలో ఫుడ్ ఫెస్టివల్

యాచారం: మండల పరిధిలోని నందివనపర్తి ఉన్నత పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివెల్ ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు వివిధ రకాల వంటకాలను తయారు చేసుకుని స్టాల్స్ ఏర్పాటు చేశారు. కేఎఫ్సీ చికెన్, హైదరాబాద్ బిర్యాని, డబల్‌కా మీఠా, జొన్నరొట్టె, చికెన్ ఫ్రై, పులిహోర, మంచూరియా తదితర ఆహార పదార్థాలను స్టాల్స్‌లో ఉంచారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం కిషన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికే ఫుడ్ ఫెస్టివల్ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మశ్రీ, శ్రీలత, అరుణ, విజయరాణి, మల్లీశ్వరి, సుధారాణి, భోజయ్య తదితరులు పాల్గొన్నారు.



నందివనపర్తిలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్న విద్యార్థులు

శివధర్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి



వార్షికోత్సవంలో మాట్లాడుతున్న వెంకటరమణారెడ్డి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటరమణారెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: గ్రామీణ ప్రాంత విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని, వారి నైపుణ్యానికి సానపెడితే మరింత ప్రకాశిస్తారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం కార్తికేయ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల వార్షికోత్సవాన్ని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన వెంకటరమణారెడ్డి మాట్లాడారు. అరకొర అవకాశాలతోనే గ్రామీణ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని కొనియాడారు. అవకాశాలు పెరిగితే అద్భుతాలు సృష్టిస్తారని చెప్పారు. విలువలు, క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకుంటారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి ఇంటలిజెన్స్ చీఫ్‌గా ఎదిగిన ఐపీఎస్ అధికారి శివధర్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న కార్తికేయ కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్‌పాల్ చంద్రకాంత్, పాండు, సిబ్బంది భానుగౌడ్, వెంకటేశంగౌడ్, రాజేందర్, నాగరాజు పాల్గొన్నారు.

రాజీమార్గమే రాజమార్గం



లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న జడ్జి స్వరూప

జూనియర్ సివిల్ జడ్జి స్వరూప

ఆమనగల్లు: రాజీమార్గమే రాజమార్గమని, ఒక కేసులో రాజీ పడడం వలన ఇరువర్గాలు గెలిచినట్లేనని ఆమనగల్లు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ రాజీమార్గం ద్వారా పరిష్కారమయ్యే కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు ఆంజనేయులుయాదవ్, రామకృష్ణ, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్తీక్, ఆమనగల్లు సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ బాల్‌రాం, ఎక్సైజ్ సీఐ బద్యానాథ్ చౌహాన్, సీనియర్ న్యాయవాదులు లక్ష్మణశర్మ, శేఖర్, మల్లేశ్, గణేశ్, సంతోశ్, ఆంజనేయులు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

'మహాపిరమిడ్' సంబురం

కడ్తాల్: మహేశ్వర మహాపిరమిడ్‌లో జరుగుతున్న ధ్యాన మహాయాగంలో భాగంగా శనివారం రాత్రి కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ధ్యానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. 11 రోజుల పాటు కొనసాగే సంబురాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి ధ్యానులు, పిరమిడ్ మాస్టర్లు, సందర్శకులు, సాధకులు, ఆధ్యాత్మికవేత్తలు, కళాకారులు హాజరవుతున్నారు. ప్రపంచ శాంతి, ధ్యాన, శాఖాహార జగతే లక్ష్యంగా ప్రతి ఏటా ఇక్కడ ధ్యాన మహోత్సవాలు నిర్వహిస్తూ వస్తున్నారు.



కడ్తాల్: శివ పార్వతుల నృత్య ప్రదర్శన చేస్తున్న కళాకారులు



కళాకారుల నృత్య ప్రదర్శన

'అభయహస్తం' ఇవ్వండి



మాడ్గుల: దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

- ప్రజాపాలనకు విశేష స్పందన
- ఐదు గ్యారంటీలకు భారీగా దరఖాస్తులు
- బారులుతీరిన లబ్ధిదారులు
- తెల్లకాగితంపై సమస్య రాసిచ్చినా తీసుకోవాల్సిందే

ఆమనగల్లు: పేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తోందని మాజీ జెడ్పీటీసీ సభ్యుడు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆమనగల్లు మండలంలోని ఆకుతోటపల్లి, సీతారాంనగర్ తండాల్లో శనివారం ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి, మండల అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రజిత, లక్ష్మణ్, ఎంపీటీసీలు మంగమ్మ, నారాయణ, ఎంపీడీఓ ఫారూక్ హుస్సేన్, ఎంపీఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ప్రజాపాలన వార్డు సభల్లో అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు కమటం రాధమ్మ, విజయ్‌కృష్ణ, కమిషనర్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీలపై చైతన్యం అవసరం

యాచారం: ఆరు గ్యారంటీ పథకాల కోసం దరఖాస్తు చేసుకునే విషయంలో ప్రజల్లో మరింత చైతన్యం అవసరమని ఎంపీపీ కొప్పు సుకన్య అభిప్రాయపడ్డారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దరఖాస్తులు నింపే విషయంలో ప్రజల్లో అయోమయం నెలకొందని, అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. అమలవుతున్న రైతుబంధు, పెన్షన్ల లబ్ధిదారులు కూడా మళ్లీ దరఖాస్తులు చేసుకుంటున్నారని తెలిపారు. దీంతో ప్రజల్లో ఆందోళన నెలకొందని అన్నారు.

భారీగా దరఖాస్తులు

యాచారం: ప్రజాపాలనలో భాగంగా శనివారం నందివనపర్తి గ్రామంలో లబ్ధిదారులు భారీగా దరఖాస్తులు పెట్టుకున్నారు. అర్హుల నుంచి ఎంపీడీఓ విజయలక్ష్మి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ, వ్యవసాయాధికారి సందీప్‌కుమార్ పాల్గొన్నారు.

భాగస్వామ్యం కావాలి

మంచాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకున్న ప్రజాపాలన కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని మంచాల ఎంపీడీఓ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం మంచాల మండల పరిధిలోని లోయపల్లి, ఆంబోత్ తండాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తేజ్‌సింగ్, సర్పంచ్‌లు అనిత, రఘునాయక్, వైస్ ఎంపీపీ రాజేశ్వరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోతిరాం నాయక్, శ్రీనివాస్‌గౌడ్, దాస్‌గౌడ్ పాల్గొన్నారు.



మంచాల: ప్రజాపాలనలో మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాస్

కొనసాగుతున్న ప్రజాపాలన

మాడ్గుల: మాడ్గుల మండలంలో ప్రజాపాలన సభలు కొనసాగుతున్నాయి. మాడ్గుల మండల పరిధిలోని ఇర్విన్, ఆవురుపల్లి, నల్లవారి పల్లి, దొడ్లపహడ్, ఫకిరాతండాల్లో శనివారం గ్రామ సభలు నిర్వహించారు. మొత్తం 1,722 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ రాఘువులు తెలిపారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

కడ్తాల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన అభయహస్తం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ సూచించారు. శనివారం మండల పరిధిలోని మైసిగండి, గడ్డమీదితండా గ్రామ పంచాయితీల్లో ప్రజాపాలన అభయ హస్తం కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ప్రజాపాలనకు శ్రీకారం చుట్టిందన్నారు. మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, సర్పంచ్ పాండునాయక్, తులసీరాంనాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



యాచారం: నందివనపర్తిలో ప్రజాపాలనలో మాట్లాడుతున్న ఎంపీడీఓ విజయలక్ష్మి



ఆమనగల్లు: దరఖాస్తులు స్వీకరిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి



అర్జీలు స్వీకరిస్తున్న ఎంపీపీ, అధికారులు